క్లుప్తంగా

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

భువనగిరి : సమాజ సేవలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల సహృదయ అనాధ వృద్ధాశ్రమానికి షేర్ ద విజన్ సేవా సంస్థ అధ్యక్షుడు పాల్ సుగుణరావు, ఉపాధ్యక్షుడు నారాయణరావు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేర్ ద విజన్ సేవా సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు యాకుబిచోటు, సామాజిక కార్యకర్త సుక్క సుదర్శన్, సుధీర్, అఖిల్ పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

బీబీనగర్: మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగ బస్వేశ్వర స్వామి ఆలయ హుండీలను గురువారం ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి సమక్షంలో లెక్కించారు. 7లక్షల 51వేల 897 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య, ధర్మకర్తలు పాల్గొన్నారు.

డెయిరీ పరిశీలన

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామపంచాయతీ పరిధిలోని వల్లభ డెయిరీ పాల ఉత్పత్తి పరిశ్రమను గురువారం చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి తనిఖీ చేశారు. పరిశ్రమలో రసాయన పదార్థాలను పరిశ్రమ ఆవరణలో బోర్లు వేసి అందులోకి వదులుతున్నారని తుప్రాన్‌పేట గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు తనిఖీలు చేసినట్లు తెలిపారు. బాయిలర్ కోసం కలపను ఉపయోగిస్తున్నట్లు గుర్తించి అటవీ శాఖ అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. పాల ఉత్పత్తి కోసం ఉపయోగించే పాల పౌడర్‌ను నిల్వ చేసే గోదాంను పరిశీలించి అందులో ఉన్న సంచుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా అటవీ శాఖ అధికారులు పరిశ్రమలో బాయిలర్ కోసం వినియోగిస్తున్న కలప డంప్‌ను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఆయన వెంట చౌటుప్పల్ తహసీల్దార్ హరికృష్ణ, ఆర్ఐ బానాల రాంరెడ్డి, ఎంపీఓ ఉట్కూరి అంజిరెడ్డి, మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చక్రం జంగయ్య, పంచాయతీ కార్యదర్శి రమాదేవి ఉన్నారు.


విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

భువనగిరి : విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ల ప్రిన్సిపల్ డాక్టర్ బి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాలలో టాస్క్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్‌పై మూడు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, టాస్క్ ప్రతినిధి రామ్‌మనోజ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

సోషల్‌మీడియాలో అనుచిత పోస్టులపై ఫిర్యాదు

భూదాన్‌పోచంపల్లి: సోషల్ మీడియాలో పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులపై అనుచిత పోస్టులు పెడుతున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం పట్టణ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ భాస్కర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్, మండల అధ్యక్షులు సీత సుధాకర్, గ్యార సందీప్ మాట్లాడుతూ.. పోచంపల్లికి చెందిన వాట్సప్ గ్రూపుల్లో కొందరు అనుచిత పోస్టులు పెడుతూ కాంగ్రెస్ నాయకులను కించపరుస్తున్నారని అన్నారు. గ్రూప్ అడ్మిన్‌తో పాటు పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో ప్రధాన కార్యదర్శి జయసూర్య, జిల్లా కార్యదర్శి చేరాల సుధీర్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి రుద్ర చందు, జినుకల కుమార్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు అరుణ్, పెంట నవీన్, గంగదేవి మహేశ్, చేరాల మహేందర్, నందు, వంశీ, భాస్కర్, బాలశంకర్, మధు పాల్గొన్నారు.

రాగిబావి యువకుడికి 52వ ర్యాంకు


ప్రవీణ్‌రెడ్డి

మోత్కూరు: మండలంలోని రాగిబావి గ్రామానికి చెందిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, విజయలక్ష్మి దంపతుల చిన్న కుమారుడు ప్రవీణ్‌రెడ్డి గ్రూప్- 2 ఫలితాల్లో 600 మార్కులకు గాను 403.6 మార్కులు పొంది రాష్ట్ర స్థాయిలో 52వ ర్యాంకు సాధించాడు. గతంలో ప్రకటించిన గ్రూప్- 4లో ర్యాంకు సాధించి ఫిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్‌గా ఉద్యోగం పొందాడు. పంచాయతీ కార్యదర్శి ఉద్యోగం కూడా సాధించి, 2014 నుండి 2022 వరకు నల్లగొండ జిల్లాలో విధులు నిర్వర్తించాడు. గ్రూప్- 2లో 52వ ర్యాంకు సాధించడంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు.

గ్రూపు- 2 ర్యాంకు సాధించిన సాయి కృష్ణారెడ్డికి సన్మానం

మోత్కూరు: మోత్కూరుకు చెందిన గుర్రం మోహన్‌రెడ్డి, స్వరాజ్యం దంపతుల కుమారుడు సాయి కృష్ణారెడ్డి గ్రూపు- 2 స్టేట్ 11వ ర్యాంకు సాధించాడు. ఈమేరకు ఆయనను గురువారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'బ్యూటీ'ఫుల్ ఉపాధి

- బ్యుటీషియన్ కోర్సుకు మార్కెట్‌లో పెరుగుతున్న డిమాండ్
- స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో ఉచిత శిక్షణ
- సొంతూళ్లలోనే బ్యూటీపార్లర్లు పెట్టుకుని ఉపాధి పొందే అవకాశం


బ్యుటీషియన్ కోర్సులో శిక్షణ పొందుతున్న యువతులు

భూదాన్‌పోచంపల్లి : శుభకార్యం ఏదైనా సరే యువతులు, విద్యార్థులు, గృహిణులు, పురుషులు, పిల్లలు ఇలా ఎవరైనా మేకప్ లేకుండా రావడం లేదంటే అతిశయోక్తి కాదు. తమ అందాన్ని ద్విగుణీకృతం చేయడంలో మేకప్ ప్రధాన పాత్ర పోషిస్తుంది. నాడు పట్టణాలకే పరిమితమైన బ్యూటీపార్లర్‌లు నేడు గ్రామాల్లో కూడా వెలుస్తున్నాయి. స్వయం ఉపాధి కల్పిస్తున్న బ్యుటీషియన్ కోర్సుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పురంలోని స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ (ఎస్ఆర్‌టీఆర్ఐ) ఆసక్తికల్గిన యువతులకు బ్యుటీషియన్ కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇస్తోంది. ప్రస్తుతం 22మంది బ్యుటీషియన్ కోర్సులో శిక్షణ పొందుతున్నారు.

నేర్పించే అంశాలు ఇవే..

పదోతరగతి విద్యార్హత కల్గి, 18 సంవత్సరాలు నిండిన యువతులకు 2 నెలల వ్యవధి గల బేసిక్ బ్యుటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారు. బేసిక్ కోర్సుల్లో భాగంగా థ్రెడ్డింగ్, బ్లీచింగ్, ఫేషియల్, పెడి క్యూర్, మనిక్యూర్, శారీడ్రేపింగ్, హెయిర్ స్టయి ల్, మెహందీ అంశాలలో శిక్షణ ఇస్తున్నారు.

ఆధునిక టెక్నాలజీతో..

అడ్వాన్స్‌డ్ బ్యుటీయస్‌కోర్సుల్లో మాత్రం చేతితో కాకుండా ఆధునిక టెక్నాలజీతో కూడిన హైడ్రా ఫేషియల్ మిషనరీ ద్వారా మేకప్ చేస్తారు. ఇందులో మేకప్ కోసం పండ్లలో ఉండే సీరమ్‌ను వినియోగించడం వల్ల ముఖానికి రెట్టింపు ఆకర్షణ (గ్లో) వస్తుంది. అంతేగాక ఈ విధానంలో ఎలాంటి సైడ్ఎఫెక్ట్‌లు ఉండవు. అలాగే ఏ వయస్సుల వారికైనా చర్మానికి అనుగుణంగా సులభంగా, సుందరంగా మేకప్ చేయవచ్చు. తద్వారా చర్మసౌందర్యం మెరుస్తుంది.

సొంతూళ్లలోనే ఉపాధి..

ప్రతి శుభకార్యానికి మేకప్ అనేది సర్వసాధారణమైంది. దీంతో ప్రతి ఒక్కరూ బ్యుటీషియన్‌పై ఆధారపడుతున్నారు. ఫలితంగా బ్యుటీషియన్లకు మంచి డిమాండ్ ఉంది. ఈ కోర్సు నేర్చుకొన్నవారు సొంతంగా పార్లర్లు ఏర్పాటు చేసుకోవచ్చు. ప్రస్తుతం మార్కెట్‌లో కంప్లీట్ పెండ్లికూతురు మేకప్‌కు రూ.5 నుంచి 10వేల వరకు తీసుకొంటున్నారు. మేకప్, ఫేషియల్‌కు రూ.5వందల నుంచి రూ.2వేలు, థ్రెడ్డింగ్, ఐబ్రో సెట్టింగ్స్‌కు రూ. 100లు తీసుకొంటున్నారు. యువతులు ఉద్యోగాలపై ఆధారపడకుండా సొంతూళ్లలోనే పార్లర్లు పెట్టుకొని ఉపాధి పొందుతున్నారు.

ఫ్యాషన్ అంటే ఇష్టంతో వచ్చా



నాకు ఫ్యాషన్ అంటే ఇష్టంతో బ్యుటీషియన్ కోర్సు నేర్చుకొంటున్నాను. ఇక్కడ ఉచితంగా మేకప్‌కు సంబంధించి అన్ని రకాల అంశాలు నేర్పిస్తున్నారు. నేర్చుకొన్న తరువాత సొంతంగా బ్యూటీ పార్లర్ పెట్టుకుంటాను. ఇతరులపై ఆధారపడకుండా వచ్చే ఆదాయంతో కుటుంబానికి ఆర్థికంగా చేదోడుగా నిలుస్తాను.

– ఎం. మహేశ్వరీ, గుడిమల్కాపూర్

సొంతంగా పార్లర్ పెట్టుకొంటాను



నేను డిగ్రీ పూర్తి చేశాను. కుటుంబ పరిస్థితుల వల్ల పైచదువు చదువలేకపోయాను. ఇక్కడ ఉచిత బ్యుటీషియన్‌కోర్సు నేర్పిస్తున్నారని స్నేహితుల ద్వారా తెలుసుకొని జాయిన్ అయ్యాను. ఇక్కడ అన్ని విషయాలు సులభంగా అర్థమయ్యే విధంగాచెబుతూ, చేసి చూపిస్తున్నారు. నేర్చుకొన్న తరువాత సొంతంగా పార్లర్ పెడతాను.

– మౌనిక, మెదక్ జిల్లా

మంచి డిమాండ్ ఉంది



నేను బీకాం కంప్యూటర్ పూర్తి చేశాను. ఇంట్లో ఖాళీగా ఉండలేక ఏదైనా కోర్సు నేర్చుకోవాలని భావించాను. ప్రస్తుతం బ్యుటీషియన్‌కోర్సుకు మంచి డిమాండ్ ఉంది. దీంతో ఈ కోర్సు నేర్చుకోవడానికి వచ్చాను. ఇక్కడే హాస్టల్‌లో ఉంటూ కోర్సు నేర్చుకుంటున్నాను. బేసిక్‌లో భాగంగా ఐబ్రోస్ సెట్టింగ్, హెయిర్ స్టయిల్, పెడిక్యూర్, మనిక్యూర్, మేకప్, మెహందీ తదితర అంశాలు నేర్పిస్తున్నారు.

– అఖిల మాదెపు, మైలారం దేవరపల్లి, వికారాబాద్ జిల్లా

స్వయం ఉపాధికి మార్గం



నేడు బ్యుటీషియన్ కోర్సుకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. ఎస్ఆర్టీఆర్ఐ సంస్థలో అర్హులైన యువతులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్నాం. నేటి ట్రెండ్‌కు అనుగుణంగా బేసిక్ బ్యుటీషియన్, అడ్వాన్స్‌డ్ బ్యుటీషియన్‌కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నాం. శిక్షణ పొందిన వారు సొంతంగా బ్యూటీపార్లర్లు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందడానికి మంచి అవకాశం ఇది.

– విజయలక్ష్మి, బ్యుటీషియన్ ట్రైనర్

ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి


సైదాపురంలో ఎండిపోయిన వరి పంటను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

యాదగిరిగుట్ట రూరల్: ఎండిన పంటలకు నష్టపరిహారం అందించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని సైదాపురం, మసాయిపేట గ్రామాల్లో ఎండిపోయిన వరి పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని విమర్శించారు. ప్రభుత్వం ఎండిన పంటలకు ఎకరాకు రూ.40 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఫకీర్ రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షురాలు గుంటిపల్లి మహేశ్వరి, సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, చంద్రమౌళి, మహేష్, నర్సింహులు, లక్ష్మయ్య, సంతోష్, విక్రమ్, ప్రసాద్, బాలయ్య, వీరస్వామి, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ రూరల్ : జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలంలోని జైకేసారం గ్రామంలో డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి జిల్లా కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని, కానీ ఇప్పటి వరకు ఎక్కడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు పల్లె శివకుమార్,గ్రామశాఖ అధ్యక్షుడు పాలమాకుల రాకేష్, వనం విజయ్‌కుమార్, నాయకులు బొడిగే సైదులు, దొడ్డి లింగస్వామి, రుద్రగోని మధు, తలాటి రాజు, నవీన్, మాదగోని లింగస్వామి, గంగాదేవి నరేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని 17, 18వ వార్డుల్లో నెలకొన్న నీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ కాలనీలవాసులు గురువారం మున్సిపల్ కమిషనర్ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం వారం రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారని, ప్రతిరోజు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కాసోజు యాదయ్యచారి, పబ్బు రవీందర్, కొండె నర్సింహ, మెట్టు రామచంద్రారెడ్డి, సామ జైపాల్‌రెడ్డి, చీరిక దామోదర్‌రెడ్డి, పబ్బు వినోద్, సప్పిడి హరీష్‌రెడ్డి, సోమనాయక్, రామకృష్ణ, సుభాష్, రామారావు, కృష్ణ, వజ్రమ్మ, నవ్య, సబిత, జ్యోతి, సరిత, తదితరులున్నారు.

విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

భువనగిరిటౌన్ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల రాహుల్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్ ,జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్ ,భవాని శంకర్, పూజిత ,ఇందు, నేహాల్ ,శ్రావణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు


భువనగిరి : కేక్ కట్ చేస్తున్న నాయకులు

భువనగిరి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం పట్టణ కేంద్రంలోని వినాయక చౌరస్తా వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మండల అధ్యక్షుడు జనగాం పాండు, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, మాజీ జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ర్యాకల శ్రీనివాస్, గోపాల్, సత్యనారాయణ, సుభాష్, వెంకట్, సుధాకర్, జహంగీర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : భూదాన్‌పోచంపల్లికి చెందిన ఆశావర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రావుల సంతోష గురువారం ఎమ్మెల్సీ కవితను హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కవిత జన్మదినాన్ని పురస్కరించుకుని ఆశ కార్యకర్తలు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భవానీ, పీహెచ్‌సీ అధ్యక్షురాలు సువర్ణ, ఆశాలు మంజుల, అరుణ, వజ్రమ్మ, మమత, రాధిక, చందన, కవిత, విమల పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలి

యాదగిరిగుట్ట : వృద్ధుల సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ (టాస్కా) యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు ముదుంబై జయమోహనాచార్య అన్నారు. గురువారం యాదగిరిగుట్టలో ఏర్పాటు చేసిన టాస్కా సమావేశంలో ఆయన మాట్లాడారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక చట్టాలు చేసినా.. వాటిపై అవగాహన లేకపోవడంతో వయోధికులు నిరాదరణకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి పులుగం చక్రపాణి, ఉపాధ్యక్షుడు కలకుంట్ల బాల్‌నర్సయ్యగౌడ్, కోశాధికారి గంగసాని రామారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కోల ఆంజనేయులు, జిల్లా కో ఆర్డినేటర్ రాగి సహదేవ్, సహాయ కార్యదర్శి సరాఫ్ బాలకిషన్, కార్య నిర్వాహక సభ్యులు పులగం బాలరాజు, ఎరుకల స్వామిగౌడ్, మల్లేశంగౌడ్, వంగపల్లి మల్లేశం , గంగసాని హనుమంతరావు పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

మోత్కూరు : సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డిని అసెంబ్లీ సమావేశాల నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను, మల్లేష్, తీపిరెడ్డి మేఘారెడ్డి, యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మాజీ సీఎం కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ ఈ కార్యక్రమంలో పూలపల్లి జనార్దన్ రెడ్డి, గజ్జెల్లి రవి, సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి, గూడేపు పరమేష్, బాలెంల అయోధ్య, బాలెంల రాజు, యాదగిరి, దయాకర్, మల్లయ్య పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సీసీ కెమెరాలు ప్రారంభం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దేవలమ్మ నాగారంలో ఉన్న సీతారామాంజనేయ దేవాలయంలో నోషి ల్యాబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్‌రెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట సీఐ మన్మథకుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు దాచపల్లి మనోహర్, నోషి ల్యాబ్ ఇన్‌చార్జ్ శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సీసీ రోడ్డు పనులు..

వలిగొండ : మండలంలోని వెల్వర్తి గ్రామంలో రూ. 15 లక్షలతో నిర్మించ తలపెట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి స్వామి, బత్తెపు అంజయ్య, ఎడవెల్లి యాదగిరి, ఎల్లయ్య, బూడిద భిక్షమయ్య, పిట్టల గణేష్, గంజి అశోక్, దుడ్డు రమేష్, చెవ్వ చిన్న వెంకటేశం, గంగదారి చంద్రయ్య, బూడిద స్వామి పాల్గొన్నారు.

అంతర్జాతీయ గణిత దినోత్సవం

చౌటుప్పల్ : మండలంలోని బాలికల గురుకులంలో గురువారం అంతర్జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ కె.సరోజమ్మ, స్థానిక జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు కె.శివకుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

గుర్రపు డెక్క తొలగింపు

వలిగొండ : మండలంలోని సంగెం నుంచి గోకారంలోని రామసముద్రం చెరువులోకి వచ్చే కాలువలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తొలగించే పనులను గురువారం దివీస్ పరిశ్రమ సహకారంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేసరి రాంరెడ్డి, బద్దం సంజీవరెడ్డి, సత్యనారాయణ, తుర్కపెల్లి సురేందర్, సురేష్, నర్సింహ, దివీస్ ప్రతినిధులు గోపి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో ఉచిత వైద్యశిబిరం

చౌటుప్పల్ రూరల్: చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు గ్రామంలోని సాయియాదాద్రి సేవా వృద్ధాశ్రమంలో ఎస్‌బీహెచ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ డీవీ సురేష్ కుమార్, స్వర్ణలత, అడ్వైజర్ విజయ్‌కుమార్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్ దిడ్డి బాలాజీ, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌వీ ల్యాబ్ ఆధ్వర్యంలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు

చౌటుప్పల్ రూరల్ : చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎస్‌వీడ ల్యాబ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం మాజీ ఎంపీటీసీ జెల్లా ఈశ్వరమ్మ, పరిశ్రమ జీఎం శివరామకృష్ణ ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ పబ్బు రాజుగౌడ్, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనారెడ్డి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో పాలకుల నిర్లక్ష్యం

మోత్కూరు: దశాబ్ద కాలంగా పాలకుల నిర్లక్ష్యంతో మోత్కూరు మండలంలో ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ఆరోపించారు. గురువారం మోత్కూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో మండల కమిటీ నాయకులు దడిపల్లి ప్రభాకర్, కురుమేటి యాదయ్య, పసునూరు చంద్రారెడ్డి, పానుగుల్ల రమేష్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మోత్కూరు: మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో గ్రామ కంఠం భూములు తట్టికోట, బంగ్లా తోటలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం మోత్కూరు మున్సిపల్ కమిషనర్ సతీష్‌కుమార్‌కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన కొక్కుల అశోక్‌రెడ్డి జేసీబీతో చెట్లు తొలగిస్తూ గ్రామ కంఠం భూమిని ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు లెంకల వేణు, సోమనర్సయ్య, శ్రీనివాస్, నర్సింహాచారి, వెంకన్న, కస్తూరి వీరస్వామి, మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం


భూదాన్‌పోచంపల్లి : వీధిలో పారుతున్న మురుగు నీటిని పరిశీలిస్తున్న నాయకులు


భువనగిరి : కాలువ వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు, రైతులు

చౌటుప్పల్ రూరల్: ప్రజా ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బూర్గు కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కుంట్లగూడెం, నేలపట్ల గ్రామాల్లో గురువారం సీపీఎం గ్రామీణ పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ నెల 29న చౌటుప్పల్ మండల తహసీల్దార్ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కమిటీ సభ్యులు రాగీరు కిష్టయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యుడు తడక మోహన్, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు గంటేపాక శివ,కార్యదర్శి ఇర్లపల్లి ముత్యాలు, జంగిలి సాయి, కంచర్ల రాజు,యాట బాలరాజు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్ అన్నారు. పట్టణ కేంద్రంలోని 5, 6వ వార్డులలో గురువారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా వార్డులలో డ్రెయినేజీలు, రోడ్లను పరిశీలించారు. 6వ వార్డులో బస్టాండ్ సమీపంలో మురుగునీరు రోడ్డుపై పారుతుండడంపై నిరసన తెలిపారు. మురుగునీరు రోడ్లపైకి వచ్చి చేరుతుండడంతో దుర్వాసన, దోమలు విస్తరించి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వార్డులలో సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే ఆయా వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, లేనిచో పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కోట రాంచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు, నాయకులు వడ్డేపల్లి యాదగిరి, పొన్నమోని కృష్ణ, వారాల మల్లారెడ్డి, కృష్ణ, అనసూయ, శ్రీరాములు, కిష్టయ్య, వీరభాను పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురంలో గురువారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రారెడ్డి, శ్రీనివాస్, బస్వరెడ్డి, బాలయ్య, దేవేందర్ రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు ప్రాంతాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

ఆలేరురూరల్ : ఆలేరు ప్రాంతాన్ని కరువు మండలంగా ప్రకటించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. గురువారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో ఎండిన వరి పొలాలను పరిశీలించారు. పంటలు ఎండి నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, సుదగాని సత్యరాజయ్య, మల్లేశం, యాదగిరి, బుగ్గ ఎర్రయ్య, రైతులు సిద్దులు, రామనర్సయ్య, యాదగిరి, మల్లయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

భువనగిరి : బస్వాపురం ప్రాజెక్టు నుంచి ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి వెళ్లే మార్గంలో ఉన్న కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండ అశోక్, రైతులు అయిలయ్య, కుమార్, రమేష్, నరసింహ, మంగమ్మ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

మెడికల్ కళాశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి


మాట్లాడుతున్న గోద శ్రీరాములు

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మండలం మల్లాపురంలో శంకుస్థాపన చేసిన మెడికల్ కళాశాల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. యాదగిరిగుట్టలోని సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ మండల మహాసభను మండల అధ్యక్షుడు కంబాల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మల్లాపురంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తామని గతంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం పూర్తైనప్పటికి మెడికల్ కాలేజ్ విషయంపై స్పష్టత ఇవ్వకపోవడంతో మెడికల్ చదివే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి పేరబోయిన మహేందర్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్, అనంతుల నరసింహ, తోటకూరి శేఖర్, సంగి అరవింద్, నరసింహ, బండ రామచందర్, శెట్టి మధు తదితరులున్నారు.

వైభవంగా ధ్వజారోహణం


ధ్వజారోహణంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం గరుడముద్ద, బలిహరణం, అగ్నిప్రతిష్ఠ, హోమం తదితర కార్యక్రమాలను పద్మశాలి మహా జన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అంకం వినోద్, ధర్మకర్తలు మోటె మహేశ్, చేరాల సుధీర్‌కుమార్, వేశాల మురళి, కూరపాటి బాబు, నాగయ్య, గునిగంటి సుభాష్‌గౌడ్, పెద్దల ముత్యాలు, రాములు, బాలాజీ, కావ్య, వంగూరి బాలకృష్ణ, పాపని ముత్యాలు, వెంకటేశం, శివకుమార్, జింకల కుమార్, శ్రీను, చెర్కు శ్రీకాంత్, సత్యనాయణ, చేరాల శ్రీకాంత్, మహేందర్‌రెడ్డి, మణికుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్ చేయాలి

ఆలేరురూలర్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక ఆర్యవైశ్య సంఘం భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ చెక్క వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, సమరసింహారెడ్డి, సుదర్శన్, ఉప్పలయ్య, కుర్షిద్ పాషా, సముద్రాల సత్యం, బాంబే రవి, బేతి కృష్ణ, కామిటికారి అశోక్, అంజిబాబు పాల్గొన్నారు.

16న బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ సభ

అడ్డగూడూరు: తుంగతుర్తిలో నియోజకవర్గంలో ఈనెల16న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి కోరారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో కామదహనం


కామదహనంలో పాల్గొన్న కాలనీవాసులు

ఆలేరు రూరల్ : ఆలేరు పట్టణంలోని భారత్‌నగర్‌లో కాముడి దహన వేడుకలను శగురువారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. హోలీ పండుగకు ముందు రోజు కాముడిని దహనం చేయడం ఆనవాయితీగా వస్తోందని పలువురు తెలిపారు.

నేటినుంచి కల్యాణోత్సవాలు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం కల్యాణోత్సవాలకు ముస్తాబైంది. శుక్రవారం నుంచి ఉత్సవాలు ప్రా రం భం కానున్నాయని దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ తెలిపారు. 14న హోలీ కార్యక్రమం, 15న గరుడ సేవ, 16న హరికథ, 17న రథోత్సవం, 18న హోలీ కార్యక్రమం, 19న అగ్నిగుండాలు, 20న భజనలు, 21న దో పోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రారంభం

చౌటుప్పల్: మున్సిపాలిటీ పరిధిలోని చౌటుప్పల్, లింగోజిగూడెం గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 100కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ట్రాన్స్‌కో డీఈ మల్లికార్జున్, ఏడీ పద్మ, ఏఈ రాజుల సతీష్, మాజీ సర్పంచ్ పబ్బు రాజు, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ గౌడ్, వెంకటయ్య, రమేష్, మల్లేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్: మండలంలోని ఆరెగూడెం, అంకిరెడ్డిగూడెం, కుంట్లగూడెం, పంతంగి, నేలపట్ల గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను గురువారం చౌటుప్పల్ మాజీ జెడ్పీటీసీ చిలుకూరు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ కన్వీనర్ పబ్బు రాజు గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆకుల ఇంద్రసేనా రెడ్డి, ఉప్పు భద్రయ్య, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.